పనులు సకాలంలో పూర్తి చేయాలి

- జోగుళాంబ గద్వాల కలెక్టర్ సంతోష్

అధికారులతో మాట్లాడుతున్నజో గుళాంబ గద్వాలకలె క్టర్ సంతోష్

గద్వాల, జనవరి 19: జిల్లాలో మంజూరైన ఇంజినీరింగ్ పనులు సకాలంలో పూర్తి చేయాలని ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖ అధికారులను జోగుళాంబ గద్వాల కలెక్టర్ సంతోష్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ తన చాంబర్‌లో ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్, టీఎస్‌ఎంఐడీసీ ఈఈ, డీఈలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాకు ఎన్ని పనులు మంజూరయ్యాయి, అందులో పూర్తైనవి ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. మంజూరైన పనులను త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు. ప్రస్తుతం చివరి దశలో ఉన్న పనులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. గ్రామాల్లో సీసీరోడ్లు, కాల్వల పనులపై పంచాయతీరాజ్ అధికారులతో వివరాలు సేకరించారు. గ్రామ పంచాయతీ స్థాయిలో చిన్నచిన్న పనులు పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. పరిపాలనా అనుమతులు మంజూరైన పనులను ఫైనల్ చేయాలని అధికారులకు ఆదేశించారు. గ్రామాల్లో ఉన్న పెండింగ్ పనులను పర్యవేక్షించించి వెంటనే పూర్తిచేయాలన్నారు. సమావేశంలో అధికారులు ప్రగతి, ఆంజనేయులు, రహీం, శ్రీనివాసులు, రాజేశ్ పాల్గొన్నారు.

నేరస్తులకు శిక్ష పడేలా చూడాలి

- నేర సమీక్ష సమావేశంలో వనపర్తి ఎస్పీ రక్షితామూర్తి

వనపర్తి టౌన్, జనవరి 19: తగిన సాక్ష్యాదారాలను ప్రవేశపెట్టి నేరస్తులకు శిక్ష పడేలా చూడాలని జిల్లా ఎస్పీ రక్షితామూర్తి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్‌లో డీఎస్పీ, సీఐలు, అదనపు ఎస్పీతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లాలోని పోలీస్ స్టేషన్ల వారిగా పెండింగ్ కేసుల వివరాలను , వాటి స్థితిగతులు, నమోదైన కేసుల్లో నిందితుల అరెస్ట్, కేసుల దర్యాప్తు వాటి పురోగతిపై సంబంధిత సీఐలను అడిగి తెలుసుకొని. కేసుల ఫైల్స్‌ను పరిశీలించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ల వారిగా యూఐ కేసులు తగ్గించుకోవాలన్నారు. నిర్ణీత గడువులోపు పెండింగ్ కేసులను పరిష్కరించాలన్నారు. క్రైమ్ అగెనెస్ట్ ఉమెన్ , గర్ల్ మిస్సింగ్ , ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు , 174 సీర్‌పీసీ తదితర కేసులను సమీక్షించారు. మిసింగ్ కేసుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. నమోదైన కేసుల్లో సమగ్ర దర్యాప్తు నిర్వహించి నేరస్తులు తప్పించుకునే వీలు లేకుండా న్యాయ స్థానాల్లో తగిన సాక్ష్యాధారాలు ప్రవేశపెట్టి నేరస్తులకు శిక్ష పడేలా చూడాలన్నారు. పోలీస్ స్టేషన్లలో నమోదయ్యే కేసుల వివరాలను సీసీటీఎన్‌ఎస్‌లో ఎప్పటికప్పుడు పొందుపరచాలని సూచించారు. కేసుల చేదింపు , నేర నియంత్రణపై పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరధిలోని ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలకు వాటి ప్రాముఖ్యతను వివరిస్తు కెమెరాలను ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ, లోన్ యాప్‌ల మోసాలు, సైబర్ నేరాలపై ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. గంజాయి రవాణాపై ప్రత్యేక దృష్టి సారించి ఎన్‌డీపీఎస్ కేసులను డీఎస్పీ స్థాయి అధికారి పర్యవేక్షించాలని, వీటిని అరికట్టడం వల్ల చిన్న పిల్లలను , యువతను కాపాడుకోగలుగుతామని, అధికారులు ఎప్పటికప్పుడు మారుతున్న చట్టాలకు అనుగుణంగా అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని ప్రతి పోలీస్ అధికారి బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ రామదాస్ తేజావత్, డీఎస్పీ ఆనంద్‌రెడ్డి, జిల్లాలోని సీఐలు, స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు, క్రైం రికార్డు బ్యూరో ఎస్సై తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

బాధితులనుప రామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

కొత్తకోట, జనవరి19: కొత్తకోట పట్టణానికి చెందిన మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎస్‌కే గనీ అన్న నురానీ నిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి శుక్రవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనవెంట జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

ఇసుక అక్రమ రవాణాపై నిఘా పెంచాలి

- జోగుళాంబ గద్వాల ఎస్పీ రితిరాజ్

రాజోళి, జనవరి 19: ఇసుక అక్రమ రవాణా జరుగకుండా నిఘా పెంచాలని ఎస్పీ రితిరాజ్ పోలీస్ అధికారులను అదేశించారు. మండలంలోని చిన్న దన్వాడ, తుమ్మిళ్ల, తూర్పు గార్లపాడు, పెద్ద దన్వాడ గ్రామాల్లోని ఇసుక రీచ్‌లను శుక్రవార్లు ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆన్‌లైన్ అనుమతుల ద్వారా ఇసుకను తరలిస్తున్న వాహనాల ఆపివివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇసుక అవసరమైన వారు ఆన్‌లైన్ అనుమతుల ద్వారానే పొందాలని సూచించారు. ఇసుక రీచ్‌ల వద్ద సంబంధిత అధికారులు కాపలా ఉంటూ నది తీరా ప్రాంతాల్లో మైనింగ్ అధికారులు బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ సిబ్బందితో ఇసుక అక్రమ తరలింపుపై నిఘా పెంచాలన్నారు. నది తీరా గ్రామాల ప్రజలు ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే 100కు డయల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ఎస్పీ వెంట డీఎస్పీ వెంకటేశ్వర్లు, శాంతి నగర్ సీఐ శంకర్ గౌడ్, రాజోళి ఎస్సై అబ్దుల్ ఖాదర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

అయిజ, జనవరి 19 : పట్టణంలోని వార్డుల్లో నెలకొన్న సమస్యలను గర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్ దేవన్న తెలిపారు. శుక్రవారం ఆయన ఒకటో వార్డులో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా తాగునీటి సరఫరా, వీధి దీపాలు, పారిశుధ్య నిర్వహణ తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తను పారిశుధ్య కార్మికులతో తొలగింపజేశారు. కార్యక్రమంలోము న్సిపల్‌అ ధికారులు, సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, NEELAMMA alias T NEELAMMA alias KAGITALA LEELA, D/o T BALRAM, Qualification: SSC, Employed as MPHA(F), Primary Health Center, Peddamandadi Mandal, Government of Telangana, Emp ID No. 1736552, shall henceforth be known as T LEELA, W/o KAGITALA SURENDER

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319415-All

EDUCATION
★Admissions: రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, M.Tech, D-Pharma, B.Pharma, B.Sc. (Agri.), B.Sc. (Nursing), B.Ed, B.Ped, MBA, MCA. Eligible for all Jobs. Ph: 8866977112, 339.
NT-319803-All

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

రోడ్డు వెడల్పు పనులు వెంటనే చేపట్టాలి

- ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారు
- వచ్చిన నిధులు వెనక్కి వెళ్లే పరిస్థితి ఉంది
- బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే 80శాతం రోడ్డు వెడల్పు పనులు పూర్తి
- ఎంసీహెచ్‌లోని పరిసరాల పరిశీలన
- బీఆర్ఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు, మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్

వనపర్తి, జనవరి 19: జిల్లాకేంద్రంలో ఆగిపోయిన రోడ్డు వెడల్పు పనులను వెంటనే చేపట్టేందుకు వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి చొరవ తీసుకోవాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక యూకో బ్యాంకు రోడ్డుమార్గంలో నిలిచిపోయిన రోడ్డు వెడల్పు పనులను కౌన్సిలర్లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో కొన్నేండ్ల చిరుకాల కోరికైన రోడ్ల వెడల్పు పనులను మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ప్రజలను ఒప్పించి శరవేగంగా చేపట్టారని, అటువంటిది ఎన్నికల కోడ్‌తో ఆగిపోయిందని, ప్రజల అభీష్టం మేరకు మార్పు జరిగిందని, దానిని స్వాగతిస్తున్నాం, కానీ అభివృద్ధి ఏర్పాటులో ఎక్కడా రాజీపడే ముచ్చట లేదన్నారు. పట్టణంలో చేపట్టిన రోడ్డువిస్తరణ పనులు 80శాతం మేరకు పూర్తియ్యాయని, ఇంకా కేవలం పానగల్, కర్నూల్ రోడ్డు మార్గాల్లో మిగిలిపోయిన వాటిని వెంటనే చేపట్టేలా అధికారులను పురమాయించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం వనపర్తి పట్టణ అభివృద్ధి కోసం మాజీ మంత్రి ప్రత్యేక అభివృద్ధి నిధుల జీవో నెంబరు 325, 104 కింద రూ.29కోట్లు, స్టేట్ ఫైనాన్స్ టీఎఫ్ఐడిసి కింద మరో రూ.50 కోట్లు మంజూరు చేయించారన్నారు. ఎమ్మెల్యేగా గెలిచి 50రోజులు పూర్తి కావస్తున్నా ఇప్పటివరకు పట్టణ అభివృద్ధిపై దృష్టిసారించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమే నిధులను వెనకి పంపించాలని ఆదేశించడం చూస్తే పట్టణ అభివృద్ధి కుంటు పడేపరిస్థితి నెలకొంటుందన్నారు. ఇలాగే జరిగితే ప్రజలతో కలిసి ధర్నా చేయాల్సి వస్తుందన్నారు. ఎమ్మెల్యే, కలెక్టర్ వెంటనే రోడ్డు వెడల్పు పనులపై దృష్టిసారించి పూర్తి చేయించాలని కోరారు. ప్రజల ముందు ఏమో పనులు చేపడుతామని తెలియజేస్తున్నారు. కానీ కాంట్రాక్టర్లను పనులు చేస్తే బిల్లులు రావని బెదిరిస్తున్నట్లు సమాచారం ఉందని తెలిపారు. వచ్చిన నిధులు వెనక్కి వెళ్లకుండా అధికారులను ఆదేశించి పనులు పూర్తి చేయించాలన్నారు. రోడ్డుకు మధ్యలో ఉన్న మున్సిపాలిటీ విద్యుత్తు స్తంభాలను తొలిగించకుండా చోద్యం చూస్తున్నారు.ప్రభుత్వం మారిందన్న ఆలోచనతో చైర్మన్‌గా ఆదేశిస్తే మాటవినే పరిస్థితి లేకుండా పోయిందన్నారు.

రోడ్డు పనులను ప్రారంభించాలనిమా ట్లాడుతున్నము న్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్

ఎంసీహెచ్‌లో వసతులను పరిశీలించిన చైర్మన్

జిల్లాకేంద్రంలోని మాతాశిశు సంరక్షణ కేంద్రంలోని జరుగుతున్న అసాంఘిక కార్యకలపాలపై 'నమస్తే తెలంగాణ' లో వచ్చిన వార్తకు స్పందిస్తూ మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్ కౌన్సిలర్లతో కలిసి ఎంసీహెచ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా దవాఖాన చీఫ్ డాక్టర్ రవిశంకర్‌ను కలిసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంలో మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా మాతాశిశు సంరక్షణ కేంద్రాన్ని అద్భుతంగా నిర్మాణాన్ని చేపట్టారని, ఇక్కడి వైద్య సేవలకు వనపర్తి జిల్లానేగాక చుట్టూ ఉన్న నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, గద్వాల తదితర ప్రాంత ప్రజలు కూడా ఇక్కడికి వస్తుండడం గర్వించదగినదని పేర్కొన్నారు. అటువంటి చోట కొన్ని అసాంఘిక ఘటనలు చోటుచేసుకుంటున్నట్లు వస్తున్న వార్తలు చాలా బాధకరమైనన్నారు. వెంటనే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని, దీనిని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని, అలాగే ఎస్పీతో మాట్లాడి పోలీసు పికెటింగ్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. అలాగే మరుగుదొడ్లు ప్రారంభించకుండా నిరుపయోగం ఉన్న విషయంపై ఆరా తీశారు. ఇక్కడికి వచ్చే వారికి మరిన్ని షెడ్లు ఏర్పాటు చేయాలని, ఓపీ ఇచ్చే కేంద్రాన్ని కూడా త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. మున్సిపాలిటీపరంగా అవసరమైన చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అనంతరం వైద్యులను కలిసివారు అందిస్తున్న సేవలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ రవిశంకర్, బంగారయ్య, కిరణ్మయి, పరిమళ, కౌన్సిలర్లు కృష్ణ, సమద్, శేఖర్, కృష్ణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎంసీహెచ్‌లోనివస తులనుడా క్టర్‌ర విశంకర్‌ను అడిగితె లుసుకుంటున్నగట్టు యాదవ్

ఓటరు నమోదుదర ఖాస్తులనుపరి ష్కరించాలి

- రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్

వనపర్తి, జనవరి 19: ఓటరు నమోదు కోసం వచ్చిన దరఖాస్తులన్నింటినీ పరిష్కరించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి ఆయన కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ.. జిల్లాలో ఫారం 6,7,8ల పెండింగ్, పరిష్కరించిన వాటి గూర్చి, అలాగే శని, ఆదివారం నిర్వహించే ప్రత్యేక ఓటరు నమోదు క్యాంపెయిన్ ఏర్పాట్లపై సమీక్షించారు. అనంతరం మాట్లాడుతూ.. తుది ఓటరు జాబితా ముద్రణకు ముందు ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డూప్లికేట్ ఓట్లను గుర్తించి ఓటరు జాబితా నుంచి తొలిగించాలని సూచించారు. ఓటరు నమోదు స్పెషల్ క్యాంపెయిన్‌ను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ మాట్లాడుతూ.. వనపర్తి జిల్లాలో ఫారం 6,7,8లు దాదాపు 20, 569 వచ్చాయని వాటిని క్షేత్రస్థాయిలో బీఎల్వోల ద్వారా పరిశీలించి ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. స్పెషల్ క్యాంపెయిన్ పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని వివరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ఆర్డీవో పద్మావతీ, తాసీల్దార్లు రమేశ్‌రెడ్డి, యాదగిరి పాల్గొన్నారు.

వీసీకి హాజరైన వనపర్తి కలెక్టర్, అధికారులు

నేడు, రేపు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం

వనపర్తి, /గద్వాల అర్బన్, జనవరి 19: జనవరి 1 నాటికి 18ఏండ్లు పూర్తయిన యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని జోగుళాంబ గద్వాల, వనపర్తి కలెక్టర్లు సంతోష్, తేజస్‌నందలాల్ పవార్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఆయా జిల్లాల్లోని ప్రతి గ్రామంలో శని, ఆదివారాల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో బీఎల్వోలు రెండు రోజులపాటు అందుబాటులో ఉంటారని అక్కడ ఫారం 6ద్వారా ఓటుహక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇప్పటికే రూపొందించిన ఓటరు జాబితాలో సవరణ, పోలింగ్ కేంద్రం మార్చుకోవాలన్నా ఫారం 8ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆయా జిల్లాల ప్రజలు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించాలి

ఈనెల 25వతేదీన జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు, కార్యాలయాల్లో 14వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని కలెక్టర్లు ప్రకటనలో తెలిపారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఓటు హక్కు ప్రాముఖ్యతపై విద్యాసంస్థల్లో చర్చలు, డ్రాయింగ్, వ్యాసరచన, పాటల పోటీలు నిర్వహించాలన్నారు. 18ఏండ్లు నిండిన యువత ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునే విధంగా అవగాహన కార్యక్రమం చేపట్టాలన్నారు. 25వ తేదీన విద్యా సంస్థలు, ప్రభుత్వ శాఖలు, పీఎస్‌యూలు జిల్లా అధికారులు కార్యాలయాల్లోని సిబ్బంది జాతీయ ఓటరు దినోత్సవం ప్రతిజ్ఞ చేయాలని పేర్కొన్నారు. దివ్యాంగులు, మహిళలు, సీనియర్ సిటీజన్లను జాతీయ ఓటరు దినోత్సవ వేడుకల్లో భాగస్వాములను చేయాలని సూచించారు.

క్రమ శిక్షణతోనే సాధ్యం

గద్వాలటౌన్, జనవరి 19: క్రీడల్లో రాణించాలంటే క్రమశిక్షణ ఉంటే సాధ్యమవుతుందని డీవైఎస్‌వో బీఎస్ ఆనంద్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో శుక్రవారం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. క్రీడల్లో ప్రతిభ కనబర్చిన వారు చదువులో కూడా ముందుంటారన్నారు. జీవితంలో రాణించాలంటే చదువుతో పాటు క్రీడలు ముఖ్యమన్నారు. అనంతరం నిర్వహించిన పోటీల్లో 25మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు బీసన్న, సతీశ్‌కుమార్, కృష్ణయ్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కేసుపై డీస్పీ విచారణ

వడ్డేపల్లి, జనవరి 19 : మండలంలోని రామాపురం గ్రామంలో ఎస్సీ, ఎస్టీ కేసుపై శుక్రవారం డీఎస్పీ వెంకటేశ్వర్లు విచారణ చేపట్టారు. అభయ హస్తం ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరణ సమయంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మన్నపై గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు దాడి చేసి కులం పేరుతో దూషించారని అతను శాంతినగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ కేసు విషయంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు గ్రామంలో విచారణ చేపట్టారు. డీఎస్పీ వెంట సీఐ శివ శంకర్ ఉన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపనలు

మల్దకల్, జనవరి 19: ఆదిశిలా క్షేత్రంలో వెలిసిన లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో సుబ్రహ్మణ్యస్వామి, నాగప్రతిష్ఠ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. బెంగళూరుకు చెందిన సుధదేంద్ర తీర్థుల స్వామి చేతుల మీదుగా విగ్రహాలను ప్రతిష్ఠించారు. అంతకుముందు స్వామీజీకి ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, ఈవో సత్యచంద్రారెడ్డి, అర్చకులు పూర్ణకుంభస్వాగతం పలికారు. అనంతరం కల్యాణ మండపం ఆవరణలో ఏర్పాటు చేసిన హోమంలో పూర్ణాహుతి కార్యక్రమంలో భాగంగా స్వామీజీ పాల్గొని పూర్తి చేశారు. అలాగే అన్నదాన సత్రంలో స్వామీజీ మూలరాములు విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసి దశవిధ హారతులిచ్చారు. భక్తులకు అక్షింతలు, ప్రసాదాలు, విగ్రహ దాతలను శాలువాలతో సత్కరించి ఆశీర్వదించారు. కార్యక్రమంలో పరిమళ గోవిందు కులకర్ణి, గాండ్ల అన్నపూర్ణ రాజశేఖర్, అర్చకులు భీంసేన్ చారి, ధీరేంద్రదాస్, మధుసూదన్‌చారి, ప్రసన్నాచారి, బాబురావు, అరవిందరావు, వెంకోబరావు, శ్రీధర్, మాజీ ఎంపీపీ సత్యారెడ్డి దంపతులు, సీతారామిరెడ్డి, విక్రంసింహ్మారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రావు, నరేందర్, మధు, ఆలయ సిబ్బంది, గద్వాల పట్టణ బ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

నెట్టెంపాడు కాల్వపై దొంగల హల్‌చల్

ధరూరు, జనవరి 19: నెట్టెంపాడు కాల్వ ఆయకట్టు పై రాత్రిపూట దొంగలు చేస్తున్న నష్టానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు రైతులు తెలిపారు. మండలంలోని జాంపల్లి–నెట్టెంపాడు ప్రధాన కాల్వ వెంట రైతులు మోటర్లను ఏర్పాటు చేసుకుని, సాగునీరు పారబెట్టుకుని పంటలు పండిచుకుంటున్నారు. అయితే ఆరునెలల నుంచి రాత్రిళ్లు దొంగలు స్టార్టర్లు, మోటర్ల వైర్లను కత్తిరించుకుని వెళ్తుండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు. ఇదిలా ఉంటే గురువారం రాత్రి కూడా దొంగలు వచ్చి, కాల్వ వెంట సుమారు 30మంది రైతులకుపైగా వైర్లను కట్ చేసుకుని వెళ్లారని తెలిపారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయగా.. ఎస్సై శివానందన్‌గౌడ్ సానుకూలంగా స్పందించి, రాత్రి సమయంలో పెట్రోలింగ్ పెంచుతామని, మీకు ఎవ్వరిపైనైనా అనుమానం ఉంటే నిఘా ఉంచి సమాచారం ఇవ్వాలని చెప్పినట్లు తెలిపారు.

నవోద ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

అలంపూర్, జనవరి 19: పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాలలో శనివారం జరుగనున్న నవోదయ ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎంఈవో అశోక్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన ఎగ్జామ్ సెంటర్ చీఫ్ బాలాజీ కృష్ణ కుమార్,సీఎల్వో మధు, అలంపూరు ఎస్సై రమేశ్, తో కలిసి పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నవోదయ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశం కోసం నియోజకవర్గానికి చెందిన 373 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని అందుకుగాను అలంపూరు పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాలలో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం 11:30 గంటలకు ప్రారంభమయ్యే పరీక్షకు విద్యార్థులు 9:30 గంటలకే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు ,ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడవన్నారు.

ఎన్నికల నిర్వహణలో సెక్టోరియల్ అధికారుల పాత్ర కీలకం

- గద్వాల అదనపు కలెక్టర్ శ్రీనివాసులు

గద్వాల, జనవరి 19: పార్లమెంట్ 2024 ఎన్నికలను సజావుగా నిర్వహించడంలో సెక్టోరియల్ అధికారుల పాత్ర కీలకమైనదని ఎన్నికల విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, ఈవీఎంలపై పూర్తి అవగాహన ఉండాలని అదనపు కలెక్టర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం ఐడీవోసీ సమావేశ హాల్‌లో నిర్వహించిన పార్లమెంటు ఎన్నికలు–2024 గద్వాల, అంలపూర్ నియోజకవర్గాలకు సంబంధించిన సెక్టోరియల్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. సెక్టోరియల్ అధికారి తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. ఈవీఎంలు, వీవీప్యాట్‌లు, హ్యాండ్‌బుక్, పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వీవీప్యాట్‌లను పోలింగ్ కేంద్రాల్లో అమర్చడం, మాక్‌పోలింగ్ నిర్వహణపై పూర్తిగా తెలిసి ఉండాలని, హ్యాండ్‌బుక్‌లోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా చదివి తెలుసుకోవాలని సూచించారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి తగిన సూచనలు అందించాలన్నారు. శాంతిభద్రతలకు ఇబ్బంది లేకుండా తాసీల్దార్లు, పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికలు ప్రశాంతంగా సాగేలా చూడాలన్నారు. ఏమైనా అనుమానాలు ఉంటే శిక్షకులతో నివృత్తి చేసుకోవాలని సూచించారు.సమావేశంలో ఎస్‌డీసీ సుబ్రహ్మణ్యం, ఆర్డీవో చంద్రకళ, తాసీల్దార్లు, ఎంపీడీవోలు, ఏపీవోలు ఎన్నికల విభాగం అధికారి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్నగదా ్వలఅద నపుకలె క్టర్‌శ్రీని వాసులు

జెండాపండుగను వైభవంగా నిర్వహించాలి

ఈనెల 26వ తేదీన గణతంత్ర దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో అత్యంత వైభవంగా నిర్వహించుకోవాలని అదనపు కలెక్టర్ శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఈనెల 26వ తేదీన స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. వేడుకల్లో అధికారులకు కేటాయించిన విధులు పక్కాగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఏవో వీరభద్రప్ప, ఇన్‌చార్జి డీఆర్డీఏ కాంతమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బందుల్లేకుండా చూడాలి

పెబ్బేరు, జనవరి 19: పెబ్బేరులో త్వరలో నిర్వహించే చౌడేశ్వరీమాత ఉత్సవాల్ల